సీఎం రేవంత్‌రెడ్డిది డైవర్షన్ పాలిటిక్స్

అరికెపూడి బీఆర్ఎస్‌లో ఉన్నట్లా.. కాంగ్రెస్‌లో చేరినట్లా?

దమ్ముంటే గులాబీ కండువా కప్పుకోవాలి

హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్

వొడితెల సతీశ్‌కుమార్

భీమదేవరపల్లి, సెప్టెంబర్ 13 : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ ప్లే చేస్తున్నారని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ మండిపడ్డారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ బీఆర్ఎస్‌లో ఉన్నట్లా? లేక కాంగ్రెస్ పార్టీలో చేరినట్లా? అనే విషయం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నేతలు అంటేనే సీఎం రేవంత్‌కు వెన్నులో వణుకుపుడుతున్నదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ఎక్కడికక్కడ హౌస్ అరెస్టు చేయడం, అదుపులోకి తీసుకోవడం సిగ్గుచేటన్నారు. దమ్ముంటే అరికెపూడి గులాబీ కండువా వేసుకుని కేసీఆర్ ఫొటో పక్కన పెట్టుకోవాలని సవాల్ విసిరారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ సీఎం ఎమర్జెన్సీని తలపిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాసమస్యలపై ప్రశ్నించిన ప్రతిసారి సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ఏదో ఒక హైడ్రామాకు తెరలేపుతున్నారని విమర్శించారు. విపక్ష ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డిపై దాడి చేయించిన సీఎం శాంతిభద్రతల పేరెత్తడం విడ్డూరంగా ఉందన్నారు. రుణమాఫీ, వరదలపై ప్రశ్నిస్తే ప్రజల దృష్టిని మరల్చేందుకు కొత్త నాటకాలకు తెరలేపుతున్నాడన్నారు. ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రతిపక్షాలకు మీటింగ్ పెట్టుకునే హక్కు లేదా అని ప్రశ్నించారు. విద్వేషాలను రెచ్చగొట్టవద్దని బీఆర్ఎస్ శ్రేణులకు డీజీపీ వార్నింగ్ ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దాడికి పాల్పడింది కాంగ్రెస్ పార్టీ నాయకులైతే వార్నింగ్ మాత్రం బీఆర్ఎస్ నేతలకు ఇస్తారా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఇమేజ్‌ను డ్యామేజ్ చేసేలా ప్రవర్తిస్తామంటే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని, ప్రజలు కూడా కర్రు కాల్చి వాతపెడతారని హెచ్చరించారు.


హనుమకొండ : కుంకుమ పూజలో పాల్గొన్న రేవతీ భాస్కర్, మహిళలు

మారుతి కాలనీలో అన్నదానం

నయీంనగర్, సెప్టెంబర్ 12 : నగరంలోని 56వ డివిజన్ మారుతీ కాలనీ గణేశ్ మండపం వద్ద కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మహిళలు కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు.

బీఆర్ఎస్ కార్యాలయంలో..

హనుమకొండ : బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలోని ప్రతిష్ఠించిన వినాయకుడి వద్ద శుక్రవారం ఘనంగా కుంకుమార్చన పూజ నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ సతీమణి రేవతీ భాస్కర్, నియోజకవర్గ మహిళలు పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మ వారిని పసుపుతో తయారు చేసి పూజించారు. పూజలో దాస్యం వినయ్ భాస్కర్, పశ్చిమ నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

నయీంనగర్ : కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

ఉమ్మడి జిల్లాలో ఉత్తమ స్కూల్ 'సెయింట్ గ్యాబ్రియల్'

అవార్డు అందుకుంటున్న ప్రిన్సిపాల్ ఆంటోని

న్యూశాయంపేట, సెప్టెంబర్ 13 : కాజీపేట సెయింట్ గ్యాబ్రియల్ హైస్కూల్ ఉమ్మడి జిల్లాలో ఉత్తమ, స్టేట్‌లో 28వ ఉత్తమ పాఠశాలగా ఎంపికై అవార్డులను కైవసం చేసుకున్నట్లు స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ ఆంటోని పొలిశెట్టి తెలిపారు. ఇటీవల సీఫోర్ స్కూల్ ర్యాంకింగ్స్ కమిటీ న్యూఢిల్లీ బృందం గ్యాబ్రియల్ స్కూల్‌ను సందర్శించి స్కూల్ ప్రాముఖ్యత, ఎడ్యుకేషన్, పరిసర ప్రాంతాలను పరిశీలించి వెళ్లారు. ఇటీవల అవార్డుకు ఎంపిక చేశారు. ఈ నెల 11న ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో సీ ఫోర్ ర్యాంకింగ్ స్కూల్ డైరెక్టర్ పలేటి, డైరెక్టర్ ఆఫ్ బ్రెయిన్‌వుడ్ మ్యాగజైన్ బ్రహ్మ చేతుల మీదుగా గ్యాబ్రియల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఈ అవార్డు అందుకున్నారు.


సుబేదారి : బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు

ఆత్మకూరు : బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు

శాయంపేట : బీఆర్ఎస్ నేతలను అదుపులోకి తీసుకున్న ఎస్సై

ఎల్కతుర్తి : పోలీసుల అదుపులో ఉన్న బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్‌ది దౌర్జన్య పాలన

- బీఆర్ఎస్ నాయకుల అరెస్టు ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనం
- కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి

హనుమకొండ, సెప్టెంబర్ 13 : ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై జరిగిన దాడిని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ చలో హైదరాబాద్ పిలుపునిచ్చిన నేపథ్యంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డిని ఆయన నివాసంలో శుక్రవారం పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు స్టేషన్‌లోనే ఉంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ది దౌర్జన్య పాలన అని, ఇంట్లో ఉన్న వారిని అరెస్టు చేయడం రాష్ట్ర ప్రభుత్వ చేతగాని తానానికి నిదర్శనమన్నారు. దాడి చేసిన ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోని దద్దమ్మ ప్రభుత్వమన్నారు. బీఆర్ఎస్ నాయకులపై భౌతిక దాడులు చేయిస్తున్న రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇటువంటి దాడులు గతంలో ఎన్నడూ జరుగలేదని, వీటన్నింటినీ ప్రజలు గమనిస్తున్నారన్నారు. దాడి చేసిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, అతడి అనుచరులను ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడం శోచనీయమని అన్నారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్తారన్నారు.

నయీంనగర్ : కేయూలో అరెస్టయిన బీఆర్ఎస్ నాయకులు

పరకాల : పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

ఎల్కతుర్తి/ ఆత్మకూరు/ పరకాల/ కమలాపూర్/ శాయంపేట/ నయీంనగర్ / సుబేదారి/ దామెర/ మడికొండ/ ఐనవోలు : చలో హైదరాబాద్‌కు బీఆర్ఎస్ పిలుపునిచ్చిన నేపథ్యంలో మండలంలోని ఆ పార్టీ నాయకులను ఎస్సై రాజ్‌కుమార్ ముందస్తుగా అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. ఎమ్మెల్యేకే రక్షణ లేనప్పుడు సామాన్యులను ఏం కాపాడుతారని, ప్రశ్నించే వారిపై దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. హామీల అమలు కోసం అడిగితే దాడులు చేయడం వారి పతనానికి నాంది అన్నా రు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో మండలాధ్యక్షుడు పిట్టల మహేందర్, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కడారి రాజు, బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గొడిశాల వినయ్, యూత్ అధ్యక్షుడు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, పైడిపల్లి కిరణ్, మంతుర్తి కొమురయ్యయాదవ్, చిట్టిగౌడ్ ఉన్నారు. ఆత్మకూరు మండలంలోని బీఆర్ఎస్ నేతలు పాపని రవీందర్, ఎండీ అంకూస్, రేవూరి సంపత్‌రెడ్డి, మిర్యాల శ్రీనివాస్, ఇర్సడ్ల కుమారస్వామిని అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తెలంగాణ వాదులపై రేవంత్ ప్రభుత్వం కుట్రలు చేసి అణిచి వేస్తున్నదని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు బండి సారంగపాణి అన్నారు. పట్టణంలోని బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి నిర్బంధించారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. పోలీసులు వ్యవహరిస్తున్న తీరు సరికాదని, అధికార పార్టీ ఎమ్మెల్యేలకు ఒక రూలు, విపక్ష ఎమ్మెల్యేలకు మరో రూలు ఉన్నట్లుగా తెలంగాణ ఇమేజ్‌ను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కౌన్సిలర్ అపడ రామన్న, గందె వెంకటేశ్వర్లు, హమీద్, ఇంగిలీ వీరేశ్‌రావు, దుంపేటి నాగరాజు, రామకృష్ణ, శ్రీనివాస్ ఉన్నారు. కమలాపూర్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసినట్లు సీఐ హరికృష్ణ శుక్రవారం తెలిపారు. హైదరాబాద్‌కు వెళ్లకుండా 30 మంది నాయకులు, కార్యకర్తలను అదుపులోకి తీసుకుని సొంత పూచీకత్తుపై విడిచిపెట్టినట్లు పేర్కొన్నారు. శాయంపేటలో ముందస్తుగా ఆరుగురు బీఆర్ఎస్ నేతలను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై ప్రమోద్‌కుమార్ తెలిపారు. గాజె రాజేందర్, మోరెపల్లి మోహన్, దైనంపల్లి కరణ్‌బాబు, శ్రీనివాస్‌రెడ్డి, దూదిపాల తిరుపతిరెడ్డి, నూనె కిరణ్‌ను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఆ తర్వాత వదిలిపెట్టినట్లు ఎస్సై తెలిపారు. కేయూ పోలీసు స్టేషన్ పరిధి బీఆర్ఎస్ నాయకులను సీఐ సంజయ్ ఆదేశాల మేరకు పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో నరెడ్ల శ్రీధర్, కుమార్, కిరణ్, చింటు, రాజేందర్, పవన్, అశోక్, రమేశ్ ఉన్నారు. హనుమకొండ పోలీసులు కార్పొరేటర్లు చెన్నం మధు, సోదా కిరణ్, బల్వీందర్‌సింగ్, మహ్మద్ ఖలీల్, రమేశ్, యాకూబ్, కిరణ్‌ను అరెస్టు చేసి హనుమకొండ పోలీసు స్టేషన్‌కు తరలించారు. హైదరాబాద్‌కు వెళ్తున్న దామెర మండలంలోని బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. దామెర మాజీ వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, పీఏసీఎస్ చైర్మన్ బొల్లు రాజు, గరిగె కృష్ణమూర్తి, బత్తిని రాజు, వేల్పుల ప్రసాద్, రావుల స్వామి, యాదండ్ల ఐలయ్య, సంజీవ, పవన్, భిక్షపతి, దాడి మల్లయ్య, రాకేశ్, చంటి ఉన్నారు. హైదరాబాద్‌కు వెళ్లే బీఆర్ఎస్ నాయకులను అడ్డుకునేందుకు మడికొండలో ప్రధాన రహదారిపై బారికేడ్లను ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేశారు. బీఆర్ఎస్ నాయకులు ఎవరైనా ఉన్నారా అని పరిశీలించాకే అనుమతించారు. సుమారు 40 మందిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. అరెస్టయిన వారిలో 64వ డివిజన్ కార్పొరేటర్ ఆవాల రాధికారెడ్డి, జానపట్ల సారయ్య, బాబు, ఈదురు అనిల్ కుమార్, బొల్లి కొండ రవీందర్, రొయ్యల లక్ష్మణ్, ముప్పిడి శివ, తూర్పాటి అబ్బసాయిలు, గోపెనబోయిన రాజు, బరిగెల కృష్ణ, తండ శంకర్, పల్లపు రాజ్‌కుమార్, పొన్నం శివ, బత్తిని కిరణ్, వస్కుల దేవేందర్, రాసమల్ల వెంకటస్వామి, నమిండ్ల ప్రభాకర్, జిట్టా అనిల్, వస్కుల సుధాకర్, రఘు, అరూరి రాజు ఉన్నారు. ఐనవోలులో గ్రామ అధ్యక్షుడు తాటికాయల కుమార్, ప్రధాన కార్యదర్శి అశోక్, బీసీసీ సెల్ అధ్యక్షుడు గడ్డం రఘువంశీ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దుంపెల్లి రాజు, నాయకులు బండి మహేశ్, ఆవునూరి నాగరాజు, కాటబోయిన చందు, పల్లకొండ వెంకటరమణను పోలీసులు అరెస్టు చేశారు. ధర్మసాగర్ మండల నాయకులను సీఐ ప్రవీణ్ కుమార్ అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

దామెర : బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

మడికొండ : పోలీసులు అరెస్టు చేసిన బీఆర్ఎస్ నాయకులు

కమలాపూర్ : బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు

'ఏచూరి'కి ఘన నివాళి

ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న 'బార్' సభ్యులు

వరంగల్ లీగల్/కాజీపేట, సెప్టెంబర్ 13 : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి వరంగల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ హాల్లో నివాళులర్పించారు. వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్‌గౌడ్ మాట్లాడుతూ కార్మికులు, కర్షకుల కోసం నిరంతరం పోరాటాలు చేసిన యోధుడని, ఏచూరి మరణం వామపక్షాలకు తీరని లోటు అని అన్నారు. వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తీగల జీవన్‌గౌడ్, హనుమకొండ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లాడె రమేశ్, మాజీ ప్రధాన కార్యదర్శి షేక్ నబీ, న్యాయవాదులు గంజి గణేశ్, కొత్తపల్లి చిరంజీవి, డాక్టర్ సయ్యద్ వలిఉల్లా ఖాద్రీ, షేక్ రఫీ, సిరిమల్ల అరుణ, పద్మ, రాజు, విక్రం పాల్గొన్నారు. కాజీపేట పట్టణం ఫాతిమానగర్‌లో సీతారాం ఏచూరి చిత్రపటానికి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు చుక్కయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఎం నాయకులు సాంబయ్య, రమేశ్, మల్లేశం పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో ర్యాలీ

హనుమకొండ చౌరస్తా: సీతారాం ఏచూరికి సంతాప సూచకంగా చౌరస్తా నుంచి అశోక జంక్షన్ వరకు సీపీఎం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవారెడ్డి, గొడుగు వెంకట్, రాములు, తిరుపతి, దీప, జిల్లా నాయకులు ఉప్పలయ్య, వాంకుడోత్ వీరన్న, మంద సంపత్, భానునాయక్, గాదె రమేశ్, కిశోర్, ప్రతాప్, కుమారస్వామి, కారు ఉపేందర్, కుక్కముడి రవీందర్, రమాదేవి, రాజేందర్ పాల్గొన్నారు.

గొప్ప నాయకుడు ఏచూరి : దాస్యం

హనుమకొండ : సీపీఐఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి ఆకస్మిక మరణంపై బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. గొప్ప నాయకుడైన ఏచూరి శ్రామికవర్గ పక్షాన అలసిపోని పోరాటం చేశారన్నారు. మార్క్సిస్టు సూత్రాలపై ఆయనకున్న అచంచలమైన నిబద్ధత, తిరుగులేని ఆశావాదం దేశవ్యాప్తంగా అసంఖ్యాక వ్యక్తులకు స్ఫూర్తినిచ్చాయని తెలిపారు. అతని నాయకత్వం, మార్గదర్శకత్వం, దార్శనికత గొప్పవన్నారు.

ఫాతిమానగర్‌లో నివాళులర్పిస్తున్న చుక్కయ్య

హనుమకొండ చౌరస్తాలో కొవ్వొత్తులతో ర్యాలీ తీస్తున్న సీపీఎం నాయకులు

16న మద్యం దుకాణాలు బంద్ చేయాలి

శాయంపేట, సెప్టెంబర్ 13 : ఈ నెల 16న వినాయక నిమజ్జనం సందర్భంగా మద్యం దుకాణాలను బంద్ చేయాలని పరకాల ఎక్సైజ్ సీఐ తాతాజీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 16వ తేదీ ఉదయం 6 నుంచి 17వ తేదీ ఉదయం 6 గంటల వరకు అన్ని మద్యం దుకాణాలను మూసివేయాలని సూచించారు.

వృద్ధురాలి అదృశ్యం

రాజెల్లమ్మ (ఫైల్)

కమలాపూర్, సెప్టెంబర్ 13 : మండల కేంద్రానికి చెందిన పుల్ల రాజెల్లమ్మ (60) అదృశ్యమైనట్లు శుక్రవారం గ్రామస్తులు తెలిపారు. ఎస్సీ కాలనీకి చెందిన ఆమె ఈ నెల 12న బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదన్నారు. బంధువుల ఇళ్లలో వెతికినా ప్రయోజనం లేదు. ఆచూకీ తెలిసిన వారు 9391527772, 7893415372 ఫోన్ చేయాలని కోరారు.

14 నుంచి దర్గా రైల్వే గేట్ మూసివేత

కాజీపేట, సెప్టెంబర్ 13 : కాజీపేట– వరంగల్ రైల్వేస్టేషన్ల మధ్యలోని దర్గా రైల్వే గేట్‌ను శనివారం నుంచి ఐదు రోజుల పాటు మూసి వేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. కాజీపేట ఎఫ్ క్యాబిన్ సమీపంలో, రైల్వే గేట్‌లో పట్టాల మరమ్మతులు చేపడుతున్నందున ఈ నెల 14 నుంచి 18 వరకు మూసి వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ గేట్ మీదుగా రాకపోకలు సాగించే వివిధ గ్రామాల ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వెళ్లాలని కోరారు.

16న ఓజోన్ డే.. విద్యార్థులకు పోటీలు

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 13 : హంటర్ రోడ్డులోని ప్రాంతీయ సైన్స్ కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 16న ఓజోన్ డే సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం, స్పాట్ పెయింటింగ్‌లో పోటీలు ఉంటాయని డీఈవో వాసంతి తెలిపారు. 6 నుంచి 10వ తరగతి వరకు ఆసక్తిగల విద్యార్థులు పోటీల్లో పాల్గొనేలా జిల్లాలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చూడాలని కోరారు. వ్యాసరచన–ఓజోన్ డే–2024 థీమ్, వక్తృత్వ పోటీ – ఓజోన్ పొర పరిరక్షణ, ప్రాముఖ్యత, స్పాట్ పెయింటింగ్ – ఓజోన్ పొర, వాతావరణ చర్య.. ఈ పోటీలు 16న ఉదయం 9 గంటలకు రిజిస్ట్రేషన్‌తో ప్రారంభమవుతాయని తెలిపారు. వివరాలకు జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసస్వామిని 9490112848 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

'మాకు ప్రాణహాని ఉంది.. రక్షించండి'

మాట్లాడుతున్న బాధితుడు ఎండీ యాకుబ్‌పాషా, కుటుంబ సభ్యులు

వేలేరు, సెప్టెంబర్ 13 : మా ఆస్తులను ధ్వంసం చేసిన వారితో తనకు, తన కుటుంబసభ్యులకు ప్రాణహాని ఉందని బాధితుడు ఎండీ యాకుబ్‌పాషా అన్నారు. మల్లికుదుర్లకు చెందిన యాకుబ్‌పాషాకు అదే గ్రామానికి చెందిన ఎండీ చాంద్‌పాషా, ఎండీ సలీమా, ఎండీ అంకూషావలీ, ఎండీ రంజాన్, ఎండీ రజియాతో ప్రాణ భయం ఉందని ఆరోపించారు. శుక్రవారం గ్రామంలో ఆయన మాట్లాడుతూ ఇరు కుటుంబాల మధ్య కొంతకాలంగా భూతగాదాలు ఉండగా, ఎండీ అంకూషావలీ అతడి కుటుంబ సభ్యులు ఈనెల 10న రాత్రి మద్యం తాగి వచ్చి మా కోళ్లఫాం రేకులు, కరెంట్ మీటర్, బోర్ మోటర్, ట్రాలీ అద్దాలను ధ్వంసం చేశారని తెలిపారు. వారిపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఎండీ చాంద్‌పాషా, ఎండీ అంకూషావలీ మద్యం, గంజాయి తాగి వచ్చి తాము గొడవలకు దిగేలా రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. వారితో తమకు ప్రాణహాని ఉందని, పోలీసులు రక్షణ కల్పించాలని కోరారు.

అఫ్రోజ్‌కు ఎన్‌సీసీలో గోల్డ్ మెడల్

గోల్డ్‌మెడల్‌తో ఎండీ అఫ్రోజ్

కాజీపేట, సెప్టెంబర్ 13 : కాజీపేట పట్టణం సోమిడి శివారులోని తాళ్ల పద్మావతి ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థి అఫ్రోజ్‌కు జాతీయ స్థాయి ఎన్‌సీసీలో గోల్డ్ మెడల్ వచ్చినట్లు కళాశాల చైర్మన్ తాళ్ల మల్లేశం తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. న్యూఢిల్లీలోని డీజీ ఎన్‌సీసీ పరేడ్ గ్రౌండ్‌లో ఈ నెల 2 నుంచి 12 వరకు ఆల్ ఇండియా థాల్ సైనిక్ క్యాంప్‌లో ఎన్‌సీసీ 1(టీ) బెటాలియన్‌లో అఫ్రోజ్ మ్యాప్ రీడింగ్ ఈవెంట్‌లో గోల్డ్‌మెడల్ సాధించడం అభినందనీయమన్నారు. డైరెక్టర్లు వంశీ, చైతన్య, ప్రిన్సిపాల్ ఆర్ వేలు, విజయలక్ష్మి, మహేందర్‌రెడ్డి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

5 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

శాయంపేట, సెప్టెంబర్ 13 : మండలంలోని పత్తిపాకలో శుక్రవారం ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. బోయిని నాగరాజు ఇంట్లో రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచారని సమాచారం దాడి చేశారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని, ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రమోద్‌కుమార్ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936

NTW-326316

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

వేయిస్తంభాల ఉత్తిష్ఠ గణపతికి లక్ష గరిక పూజ చేస్తున్న గంగు ఉపేంద్రశర్మ

ఉత్తిష్ఠ గణనాథుడికి 'లక్ష గరిక' పూజ

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 13 : చారిత్రక వేయిస్తంభాల రుద్రేశ్వరాలయంలో ఉత్తిష్ఠ గణపతి నవరాత్రోత్సవాల్లో భాగంగా 7వ రోజు పుట్టతేనెతో గణపతికి అభిషేకాలు నిర్వహించి శ్వేతార్క మూల గణపతిగా అలంకరించారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త వద్దిరాజు వెంకటేశ్వరరావు అందించిన లక్ష గణపతి నామాలతో లక్ష గరిక పూజ నిర్వహించినట్లు ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు. హంస వాహనంపై స్వామి వారికి వాహనసేవ నిర్వహించారు. సాయంత్రం పరమేశ్వర్ శిష్యులు నృత్యాలు ప్రదర్శించారు. ఆలయ ఈవో వెంకటయ్య, గండ్రాతి రాజు, శివలింగాచారి, సురేశ్, చంద్రశేఖర్ ఉన్నారు.

ఆర్ట్స్ కాలేజీలో హిందీ భాషా దినోత్సవం

మాట్లాడుతున్న ప్రొఫెసర్ సంజీవ

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 13 : హిందీ విభిన్న దేశంలో ఏకీకృత శక్తిగా పనిచేస్తుందని కేయూ హిందీ విభాగ విశ్రాంతి ఆచార్యులు సంజీవ అన్నారు. శుక్రవారం జాతీయ హిందీ భాషా దినోత్సవం సందర్భంగా ఆర్ట్స్ కాలేజీలో ఆయన మాట్లాడారు. ప్రిన్సిపాల్ సుంకరి జ్యోతి, హిందీ విభాగ అధ్యాపకులు రమాదేవి, ఫాతిమా, వెంకట్‌నాయక్, అంజన్‌రావు, జ్యోత్స్న, హరికుమార్, చందర్, పీఆర్వో ఆదిరెడ్డి పాల్గొన్నారు.

కుక్కల దాడిలో 15 గొర్రెల మృత్యువాత

ఆత్మకూరు, సెప్టెంబర్ 13 : అక్కంపేట గ్రామంలో శుక్రవారం వీధి కుక్కల దాడిలో 15 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. పెంపకం దారుడు గోనె వంశీ కథనం ప్రకారం.. రహదారిపై వెళ్తున్న గొర్రెల మందపై కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపర్చాయి. అందులో 15 గొర్రెలు అక్కడికక్కడే మృత్యువాత పడినట్లు చెప్పాడు. ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు. కాగా, విషయం తెలుసుకున్న పశువైద్యాధికారి ధర్మానాయక్ మృతిచెందిన గొర్రెలను పరిశీలించారు.

పిల్లలను నిమజ్జన ప్రాంతాలకు దూరంగా ఉంచాలి

పరకాల ఆర్డీవో నారాయణ

శాయంపేట : దేవుని చెరువును పరిశీలిస్తున్న పరకాల ఆర్డీవో నారాయణ

పరకాల : నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత–రామకృష్ణ

శాయంపేట/పరకాల/హసన్‌పర్తి, సెప్టెంబర్ 13 : వినాయకుడి నిమజ్జన ప్రాంతాలకు చిన్న పిల్లలు రాకుండా చర్యలు తీసుకోవాలని పరకాల ఆర్డీవో నారాయణ సూచించారు. మండలంలోని చలివాగు బ్రిడ్జ